<u>విద్యార్థులు గ్రంథాలయ సందర్శన</u>

తెలుగు శాఖవారు విద్యార్థులను గ్రంథాలయానికి వెళ్ళేలా ప్రోత్సహించాము. అదువల్ల విద్యార్థులకు పఠనాసక్తి, పరిశీలన పెరుగుతుంది. సాహిత్యాభిరుచి అలవడుతుంది. గ్రంథాలయాలకు వెళ్ళాలనే ఆసక్తి కలుగుతుంది. తద్వారా భవిష్యతలో ఏ విషయాన్నైనా అలోచించి నిర్ణయం తీసుకోగలుగుతారు. సమస్యల పట్ల అవగాహన కలిగి సమయస్ఫూర్తి తో వ్యవహరిస్తారు.

గ్రంథాలయాన్ని సందర్శించిన విద్యార్థినులు ఎంతో సంతోషించారు. అక్కడ ఉన్న పుస్తకాలను చూచి ఆనందాశ్చర్యలకు లోనయ్యారు. అనేక మంది నవలా- కథారచయితల ఫోటోలను చూసి ముగ్దులయ్యారు. ఇంకా వారి అభిరుచికి తగిన ఫోటోలను, పుస్తకాలను పరిశీలించారు. అక్కడి వారు వివిదాంశాలకు సంబంధించిన పుస్తకాలను గురించి గ్రంథాలయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అక్కడికి ఎప్పుడైనా రావచ్చా? సభ్యత్వ ఎలా తీసుకోవాలో తెలుసుకున్నారు.

